

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట

సోమవారం 13, అక్టోబర్ 2025 పేజీలు - 8


### శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ఫేస్-2కు

# రాంరెడ్డి దామోదర్ రెడ్డి ప్రాజెక్టుగా నామకరణం చేస్తాం

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి






**ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో**

శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు ఫేస్- 2కు రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఎస్ఆర్ఎస్‌పి ప్రాజెక్ట్‌గా నామకరణం చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తెలిపారు. ఆదివారం అయన సూర్యాపేట జిల్లా, తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో దివంగత మాజీమంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి సంతాప సభకు హాజరై దివంగత నేతకు ఘనంగా నివాళులర్పించారు. రాంరెడ్డి దామోదర్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ దివంగత రామిరెడ్డి దామోదర్ రెడ్డి శాసనసభ్యులుగా, మంత్రిగా రాష్ట్రానికి చేసిన సేవలు, త్యాగాలు మర్చిపోలేనివని అన్నారు. ఎస్సారెస్పీ జలాలను ఉమ్మడి నల్గొండ జిల్లాకు తీసుకువచ్చి ఫ్లోరైడ్ భూతాన్ని తరమాదంలో దామోదర్ రెడ్డి చేసిన కృషిని దృష్టిలో ఉంచుకొని ఎస్సారెస్పీ పేస్ -2 ప్రాజెక్టుకు రాంరెడ్డి దామోదర్ రెడ్డి (ఆర్‌డిఎస్ఆర్ఎస్‌పి) 2గా నామకరణం చేస్తామని ఇదే ఆయనకు ఇచ్చే ఘనమైన నివాళి అని అన్నారు. ఇందుకు సంబంధించి 24 గంటల్లో జీవోను ఇస్తామని చెప్పారు. రాంరెడ్డి దామోదర్ రెడ్డి కుటుంబానికి అండగా ఉంటామని ముఖ్యమంత్రి తెలిపారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, రాష్ట్ర రోడ్లు, భవనాలు సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మాజీమంత్రి జానారెడ్డి, పలువురు శాసనసభ్యులు, ఎమ్మెల్సీలు, తదితరులు మాట్లాడారు. మాజీ మంత్రి జానారెడ్డి, ఎంఎల్‌సి శంకర్ నాయక్, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్, ఎంఎల్‌సి అద్దంకి దయాకర్, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనమనేని సాంబశివరావు, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, సత్తుపల్లి ఎంఎల్‌సి రాగమయి తదితరులు మాట్లాడారు. డిప్యూటీ స్పీకర్ రామచందర్ నాయక్, టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, చెవిటి వెంకన్న యాదవ్, వేనారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ బెల్ట్ షాపుల్లో ఏరులై పారుతున్న మద్యం

### – బెల్ట్ షాపులకు అనుమతి లేదని చెప్తున్న ఎక్సైజ్ సిబ్బంది
### – మాముళ్ల మత్తులో బెల్ట్ షాపులను ప్రోత్సహిస్తున్న ఎక్సైజ్ సిబ్బంది
### – మద్యానికి బానిసవుతున్న గ్రామీణ యువత







నేరేడుచర్ల,మేజర్‌న్యూస్ః ఆస్తులు తాకట్టు పెట్టి తాగండి..ఊగండి సంసారాలు ఆగం చేసుకోండి. జబ్బులు వస్తే హాస్పటల్‌కి వెళ్లండి ఆరోగ్యం కోసం ఆస్తులు అమ్ముకోండి. ఇది సామాన్య మానవుడి పరిస్థితి. గ్రామాలలో తాగునీరు లేకున్నా గల్లిగల్లీలో బెల్ట్‌షాపులు వెలసి అందరికి అందుబాటులో ఉండటం వలన యువత మద్యానికి, ఇతర మత్తు పానీయాలకు బానిసై జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. గ్రామాలలో బెల్ట్‌షాపులు లేకుండా చేస్తామని గొప్పలు చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం గల్లీకొక్క బెల్ట్‌షాపు ఏర్పాటు చేసి మద్యం అమ్మకాలను పెంచి ఆదాయాన్ని పెంచుతుంది తప్ప సంక్షేమం, అభివృద్ధి గురించి పట్టించుకోవడం లేదని పలువురు విమర్శిస్తున్నారు. సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ నియోజకవర్గ పరిధిలో ఉన్న గ్రామాలలో బెల్ట్‌షాపులు మూడు పువ్వులు, ఆరుకాయలుగా వర్ధిల్లుతున్నాయని పలువురు విమర్శిస్తున్నారు. పెద్ద గ్రామాలలో 30కు పైగా బెల్ట్‌షాపులలో మద్యం ఏరులై పారుతుందని పలువురు గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పేదవర్గాలకు చెందిన వారే మద్యానికి బానిసై అనారోగ్యంతో చిన్న వయస్సులోనే ప్రాణాలను కోల్పోతున్నారని పలువురు విచారం వ్యక్తం చేస్తున్నారు. చిన్న వయస్సులోనే భర్తలను కోల్పోయి వితంతువు ఫించన్లు తీసుకుంటున్న మహిళల సంఖ్య పెరుగుతుందని పరిశీలనలో తేలింది. ఒకప్పుడు నాటుసారాకు బానిసై ఎంతో మంది చనిపోగా అదే స్థాయిలో బెల్ట్‌షాపులలో మందుబాబుల సంఖ్య పెరుగుతుంది. గ్రామాలలో పొలాల గట్లు, చెట్లు ఎక్కడ నీడ ఉంటే అక్కడ మందుబాబుల అడ్డా చేసి మద్యం తాగి మద్యం సీసాలు పగులకొట్టి భీభత్సం సృష్టిస్తున్న సంబంధిత అధికారులకు ఫిర్యాదులు చేసిన పట్టించుకోవడం లేదని పలువురు విమర్శిస్తున్నారు. మహిళలు పొలం పనులకు వెళ్లే దారుల్లో మందుబాబులు మద్యం తాగి మహిళలతో అసభ్యంగా ప్రవరిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. పోలీసులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని పలువురు విమర్శిస్తున్నారు.

***నిద్రమత్తులో ఎక్సైజ్ అధికారులు...***

గ్రామాలలో బెల్ట్‌షాపులు లేవని అంత సక్రమంగా జరుగుతుందని ఎక్సైజ్ అధికారులు కితాబు ఇస్తున్నారు.ఎంఆర్‌పి ధరల కంటే అధికంగా వైన్ షాపు వాళ్లు మద్యాన్ని విక్రయిస్తుంటే ఫిర్యాదు చేసిన ఎక్సైజ్ సిబ్బంది పట్టించుకోవడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. అక్రమంగా విచ్చలవిడిగా బెల్ట్‌షాపులు నిర్వహిస్తున్న వారి నుండి ఎక్సైజ్ సిబ్బంది నెలవారి మాములు వసూలు చేసుకుంటూ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవ హరిస్తున్నారని పలువురు విమర్శిస్తున్నారు.

మిగతా 3లో

# ఆలయంలో విశేష పూజలు

## గుట్టలో భక్తజన సందోహం

యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయంలో భక్తుల రద్దీ అధికంగా ఉంది. ఆదివారం సెలవు రోజు కావడంతో అధిక సంఖ్యలో స్వామి వారి ఆలయానికి భక్తులు విచ్చేశారు. దీంతో ఆలయ ప్రాంగణంలో భక్తుల సందడి నెలకొంది. క్యూ లైన్లో భక్తులు బారులు తీరారు. ఉచిత ప్రవేశ దర్శనానికి దాదాపు రెండు గంటల సమయం, ప్రత్యేక ప్రవేశ దర్శనానికి దాదాపు గంట సమయం పడుతుంది. ఆర్జిత సేవలు, నిత్యా పూజల్లో పాల్గొని భక్తులు మొక్కులు తీర్చుకుంటున్నారు. భక్తుల రద్దీ అధికంగా ఉండటంతో ఆలయ పరిసరాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. నిత్యా కల్యాణం, లడ్డు ప్రసాదం కౌంటర్లు, సత్యనారాయణ స్వామి వ్రత మండపం, కొండక్రింద కల్యాణ కట్ట, పుష్కరిణి, వాహనాల పార్కింగ్ వద్ద భక్తుల సందడి నెలకొంది.





సూర్య



# నూతన వధూవరులను ఆశీర్వదించిన పలువురు




బీబీనగర్,మేజర్,న్యూస్ః బీబీనగర్ మాజీ ఎంపీటీసీ గోళి నరేందర్ రెడ్డి కూతురు అక్షితరెడ్డి మురళిధర్ రెడ్డి వివాహ వేడుక కేపాల్‌లోని డీజీఆర్ కన్వెన్షన్ హాలో ఆదివారం ఘనంగా జరిగింది.ఈ వేడుకకు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి కుటుంబ సమేతంగా,మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డిలు ముఖ్య అతిథిగా వేరువేరుగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిచైర్మన్ కసిరెడ్డి నారాయణరెడ్డి,గోళి పింగల్ రెడ్డి,యర్కల సుధాకర్ గౌడ్,బొక్క జైపాల్ రెడ్డి,పొట్టోళ్ల శ్యామ్ గౌడ్,మల్లగారి శ్రీనివాస్,పంజాల శ్రీనివాస్ గౌడ్,రాచమల్ల శ్రీనివాస్‌లు,చింతల సుదర్శన్ రెడ్డి,దండెం ప్రభాకర్,సుర్వి వేణు గౌడ్,బండారు ఆగమయ్య గౌడ్,గాదె నరేందర్ రెడ్డి,కాసుల సత్యనారాయణ గౌడ్,నెల్లుట్ల చంద్రవాస్,మంచాల రవికుమార్,వాకిటి గణేష్ రెడ్డి,మన్నె బాల్‌రాజు,పంజాల పెంటయ్య గౌడ్,ఎండి మోయిన్,దేవరుప్పల పృద్వీ,పొట్ట నవీన్‌కుమార్,పిట్టల శ్రీనివాస్,గోరుకంటి శివ,పేరబోయిన నరేష్ యాదవ్,శ్రీకాంత్ యాదవ్,గుంటిపల్లి లక్ష్మినారాయణ,ఉప్పలాంచి శ్రీకాంత్,గూడూరు నిఖిల్ రెడ్డి,సోమ శివకుమార్,జక్కి నగేష్,సోమ ముత్యాలు,నెల్లుట్ల సుధాకర్,నివాస్ రెడ్డి,బద్దం శేఖర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

**సంస్థాన్‌నారాయణపురం :** నారాయణపురం మండల కేంద్రానికి చెందిన ఏపూరి



నర్సింహ్మా -పార్వతమ్మ దంపతుల కుమార్తె సహస్ర- సాయి కుమార్ వివాహం ఆదివారం శ్రీ వెంకటేశ్వర గార్డెన్స్‌లో జరిగి వివాహ వేడకలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చల్లమల్ల కృష్ణరెడ్డి విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించినారు. అలాగే మండలంలోని సర్వేల్ గ్రామానికి చెందిన బాలగోని దేవేందర్ గౌడ్-ఇందిర దంపతుల కుమారుడు సాయికృష్ణ గౌడ్-భవాని వివాహం ఆదివారం మండల కేంద్రంలో ఓ ఫంక్షన్ హాల్‌లో జరిగింది. బాలగోని దేవేందర్ గౌడ్-ఇందిర దంపతుల ఆహ్వానం మేరకు ఆయన వివాహ వేడకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించినారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మునుగోడు మాజీ మండల అధ్యక్షులు సురిగి నర్సింహ్మా గౌడ్, అన్నం మల్లేశం, కోండ లింగస్వామి, రామోజీ హరికుమార్, వెలుగు రాంబాబు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

**చౌటుప్పల్ :** మండలం పరిధి ఎల్లంబావి గ్రామానికి చెందిన పన్నాల కృష్ణారెడ్డి



కూతురు వివాహంకి మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజ్‌గోపాల్ రెడ్డి హజరయ్యారు. ఆదివారం మండలంలోని రిక్కల సత్తిరెడ్డి వివాహ వేడుకల మందిరంలో ఏర్పాటు చేసిన వివాహ వేడుకకు ఎమ్మెల్యే హజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేన రెడ్డి, కాంగ్రెస్ ఎన్నికల నియోజక వర్గ ఇంచార్జ్ పబ్బు రాజు గౌడ్, కాంగ్రెస్ పట్టణ, మండల కమిటీ అధ్యక్షులు సుర్వి నర్సింహ, బోయ దేవేందర్, మొగుదాల రమేష్ గౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాచకోండ భార్గవ్, మాజీ వార్డు కౌన్సిలర్లు సైదులు, షరీఫ్, బాలకృష్ణ, ఉడుగు శ్రీనివాస్, పస్తం గంగారాం, మాచర్ల సంతోష్, రిక్కల మహేందర్ రెడ్డి, సురకంటి నాగరాజు రెడ్డి, రవికాంత్, భూపాల్ రెడ్డి, సత్తయ్య తదితరులు పాల్గోన్నారు.
పోటోః 12 సిపిఎల్ 02

# గోదావరి జలాల సాధకుడు రాంరెడ్డి దామోదర్‌రెడ్డి

## సీఎం రేవంత్‌రెడ్డి

సూర్యాపేట ప్రతినిధి, అక్టోబర్ 12, మేజర్‌న్యూస్ : కరువు ప్రాంతంతో పాటుగా ఫ్లోరైడ్ రక్కసితో అల్లాడిపోతున్న ఈ ప్రాంతానికి గోదావరి జలాలను తీసుకువచ్చిన మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి గోదావరి జలాల సాధకుడిగా ఉమ్మడి జిల్లా ప్రజల మనసులో చిరస్థాయిగా నిలిచిపోతారని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అన్నారు. సూర్యాపేట జిల్లాలోని తుంగతుర్తి మండల కేంద్రంలోని మినీస్టేడియంలో ఆదివారం నిర్వహించిన మాజీ మంత్రి ఆర్డీఆర్ సంతాపసభకు సీఎం రేవంత్‌తో పాటుగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి అడ్లూరి లక్ష్మణ్‌లు హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ప్రస్తుత సమాజంలో చూస్తున్నట్లైతే.. ఒక్కసారి ఎమ్మెల్యే అయితే కొన్ని కోట్లు సంపాదించుకునేవారుంటే.. దానికి విరుద్ధంగా రాంరెడ్డి దామోదర్‌రెడ్డి తన తండ్రి వారసత్వంగా, అత్త నుంచి వచ్చిన ఆస్తులను అమ్ముకుని పార్టీని, పార్టీని నమ్ముకున్న కార్యకర్తలను కాపాడారని గుర్తు చేశారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నాలుగు దశాబ్ధాలుగా ఎంతోకషి సల్పారని తెలిపారు. తుంగతుర్తి ని వదిలి సూర్యాపేట ప్రాంతానికి ప్రాతినిధ్యం వహించినప్పటికి తుంగతుర్తి ప్రాంత ప్రజలకు అండగా నిలబడ్డారన్నారు. తుంగతుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలంగా ఉందంటే అది ఆర్డీఆర్ వల్లనేనన్నారు. టైగర్ దామన్నగా తెలంగాణరాష్ట్రంలో గుర్తింపు పొందారన్నారు. మొన్న జరిగిన ఎన్నికల్లో రూ.50 వేలు లేని మందుల సామేల్ 50 వేల ఓట్ల మెజారిటీతో గెలవడానికి కారణం దామోదర్‌రెడ్డి వేసిన కాంగ్రెస్ పునాదులతో నే సాధ్యమైందన్నారు. తుంగతుర్తి, సూర్యాపేట ప్రాంతానికి దామోదర్‌రెడ్డి చేసిన సేవలు ఎప్పటికి మరువలేనివన్నారు. ఆర్డీఆర్ కుటుంబానికి సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, ఖర్గేలు సంతాపం తెలిపారని.. వారి కుటుంబానికి గాంధీ కుటుంబం ఎప్పటికీ అండగా ఉంటుందన్నారు. నివాళులర్పించిన వారిలో వి.హనుమంతరావు, డిప్యూటీ స్పీకర్ రాంచందర్‌నాయక్, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, మాజీమంత్రి జగదీశ్‌రెడ్డి, ఎమ్మెల్యేలు ఉత్తమ్‌పద్మావతి, కూనంనేని సాంబశివరావు, అద్దంకి దయాకర్, సత్యం, బిఎల్ఆర్, పటేల్‌రమేష్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, పోతు భాస్కర్, చెవిటి వెంకన్నయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సారెస్పీ-2కి ఆర్డీఆర్ పేరు..

## మాజీ మంత్రి ఆర్డీఆర్ దశదినకర్మలో

## సీఎం రేవంత్‌రెడ్డి

సూర్యాపేట ప్రతిని'ది, అక్టోబర్12, మేజర్‌న్యూస్ ః ఎస్సారెస్పీ2కి మాజీ మంత్రి ఆర్డీఆర్(రాంరెడ్డి దామోదర్‌రెడ్డి) అని నామకరణం చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. దీనిపై అన్ని పార్టీలకు ఎలాంటి అభ్యంతరం ఉండదన్న అభిప్రాయం తనకుందని.. దీనిపై 24 గంటల్లో జీవో తెస్తామని చెప్పారు. నల్లగొండ జిల్లాలో గోదావరి నీళ్లు ప్రవహిస్తున్నాయంటే దామన్న వల్లే అని తెలిపారు. సూర్యాపేట జిల్లా తుంగతుర్తిలో మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి దశదిన కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, అడ్లూరి లక్ష్మణ్‌లు హాజరై నివాళులర్పించారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడారు.ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఆర్డీఆర్ సగర్వంగా నిలౌట్టారన్నారు. దశ్ధాలుగా కాంగ్రెస్ పార్టీగా కేరాఫ్‌గా ఉన్నారు. ఆనాటి దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డిపై ఒత్తిడి తెచ్చి ఎస్సారెస్పీ ప్రాజెక్టు తీసుకువచ్చారన్నారు. దామన్న కుటుంానికి రాజకీయంగా అవకాశం ఇస్తామని తెలిపారు.

# ద్వంద్వ నీతి

హాలియా, మేజర్‌న్యూస్ ః కేంద్రంలో ప్రధాని మోడీ, హోంమంత్రి అమిత్‌షాల రాజకీయ విన్యాసాలు ఆందోళనకరం. ప్రజా పరిపాలనను గాలికొదిలేసి, కార్పొరేట్లకు మద్దతునివ్వడం, వారి అడుగులకు మడుగులొత్తుతూ రూపొందించిన చట్టాలను యిష్టారాజ్యంగా రద్దుచేస్తూ రాజకీయకక్రకు శ్రీకారం చుట్టారు. ప్రజల భావోద్వేగాలతో ఆటలాడుతూ ప్రమాదకర చర్యలకు పూనుకుం టున్న వైనానికి, ప్రస్తుతం దేశంలో చోటుచేసుకుంటున్న రాజకీయ పరిణామాలే ప్రత్యక్ష సాక్ష్యం. మతం పేర సామాన్య ప్రజల మధ్య విభేదాలు సృాఎష్టించి, విభజించి పాలించే బ్రిటిష్ రూల్‌ను కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్నది. తెలుగు రాష్ట్రాల పాలకపార్టీలు ఈ ప్రమాదాన్ని గుర్తించకపోవడం చాలా బాధాకరం. ముఖ్యంగా టీఆర్ఎస్ విషయానికొస్తే, ఎన్నికల ముందు ఒకలా, తర్వాత మరోలా వ్యవహరిస్తున్నది. దేశానికి ప్రమాదకర శక్తులు బీజేపీ, కాంగ్రెస్‌లేనని చెప్పిన టీఆర్ఎస్ స్వరంలో మార్పు స్పష్టంగా వినిపిస్తున్నది. కేంద్రంలోని బీజేపీ సర్కార్ రాష్ట్రాల హక్కులు, అధికారాలను సైతం తనకు దఖలు పరుచుకునే ప్రయత్నంలో అనేక చట్టాలను ఏకపక్షంగా రద్దుచేసింది.

ప్రత్యేక ప్యాకేజీ కోరుతున్న తెలంగాణతోపాటు ప్రత్యేక హోదా ఆశిస్తున్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు పార్లమెంటులో కాశ్మీర్‌కు స్వయం ప్రతిపత్తి కల్పిస్తున్న 370 ఆర్టికల్‌ను ఎత్తేయడానికి మోడీ సర్కారుకు తోడ్పడ్డాయి. తద్వారా తాము కూర్చున్న కొమ్మను తాము నరుక్కోవడమే అయ్యింది. ఇలా అనేక ప్రజా వ్యతిరేక బిల్లులు, రాష్ట్రాల హక్కులను హరించే చర్యలకు బీజేపీ ప్రభుత్వానికి పార్లమెంటులో తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు రెండూ మద్దతునిచ్చాయి. ప్రధానంగా సమాచార హక్కు చట్టం కోరలు పీకేసీ, తాము ఆడిందే ఆటా పాడిందే పాటగా ప్రభుత్వాన్ని నడపాలని భావించారు మోడీ, షా ద్వయం. టీఆర్ఎస్, వైసీపీల మద్దతును కూడగట్టుకుని ప్రజావంచకంగా వ్యవహరించారు. ఆ బిల్లు సవరణతో ఆర్టీఐ కమిషనర్ల వ్యవహారాలకు సంబంధించిన అధికారాన్ని రాష్ట్రాలు కోల్పోయాయి. కమిషనర్ల జీతభత్యాలను నిర్ణయించడంతోపాటు, ఆ పోస్టుల పదవీకాలాన్ని ఎప్పుడంటే అప్పుడు కుదించే అధికారం, కమిషనర్లను యిష్టారాజ్యంగా తొలగించే, మార్చే అధికారాన్నీ కేంద్రం తన గుప్పిట్లో పెట్టుకుంది. రాజ్యసభలో సమాచార బిల్లును సెలెక్ట్ కమిటీకి పంపాలని కోరిన టీఆర్ఎస్, ఆ తర్వాత లోక్‌సభలో మాటమార్చి యూటర్న్ తీసుకుని బీజేపీకి ఓటేసింది. అంటకాగింది. తలొంచింది. ప్రశ్నించడం మానేసింది.

ప్రజాస్వామ్యానికి పట్టుగొమ్మయిన హైదరాబాద్‌లోని ధర్నాచౌక్‌ను రద్దు చేయడం ద్వారా టీఆర్ఎస్ నియంతృాఎత్వ పోకడలను తనంతట తాను బయటపెట్టుకుంది. దీనిపై ప్రజాఉద్యమాలు వెల్లువెత్తి ధర్నాచౌక్ తిరిగి తనగొంతును వినిపిస్తున్నది. తాజాగా టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.తారకరామారావు రాష్ట్ర రాజధానిలో జరిగిన ఒక సభలో మాట్లాడుతూ "ప్రశ్నించే హక్కు.. ప్రాథమిక లక్షణం" అని వ్యాఖ్యానించారు. మరో అడుగు ముందుకేసి "నాతో ఉంటే దేశభక్తుడు.. లేకుంటే దేశద్రోహి ముద్ర" అనే రీతిలో బీజేపీ నేతృాఎత్వంలోని ఎన్డీయే సర్కారు వ్యవహరిస్తున్నదని కూడా విమర్శించారు. మంచిదే. ఆశ్చర్యంగా కేటీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న పార్టీ, ప్రజలకు ఊతమిస్తున్న ఆర్టీఐ చట్టం కోరలు పీకేందుకు ఓటేసిన అంశం యిక్కడ గమనార్హం. అయితే టీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఈ విషయంలో ఒక్కమాటా మాట్లాడకపోవడం, హుటాహుటిన ప్రత్యేకవిమానంలో తన ఎంపీ జోగినపల్లి సంతోష్‌కుమార్‌ని ఢిల్లీకి పంపి అనుకూలంగా ఓటేయించడం రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశమైంది. ప్రజావ్యతిరేక చట్టాలు, బిల్లుల విషయంలో బీజేపీని పార్లమెంటులో ప్రశ్నించకుండా, పోరాడకుండా ప్రజాస్వామ్యాన్ని ఎలా కాపాడగలు గుతారు? రాష్ట్రాల హక్కులను ఎలా రక్షించగలుగుతారు? బీజేపీ తెచ్చిన ఆర్టీఐ చట్టంలోని నిబంధనలు ప్రజలకు, రాష్ట్ర ప్రభుత్వాలకు ఏవిధంగా నష్టమో సవివరంగా చెబుతూ కేంద్ర సమాచార కమిషన్ మాజీ కమిషనర్ మాడభూషి శ్రీధర్ తెలంగాణ, ఏపీ, ఒడిశా ముఖ్యమంత్రులకు స్వయంగా లేఖలు రాశారు. అయినా ఆయా రాష్ట్రాల సీఎంలకు చీమకుట్టినట్టయినా అనిపించలేదు సరికదా తమ అధికారాలను తామే కేంద్రానికి అప్పగించడంతోపాటు కాశ్మీర్ ప్రజలకు సమాచార హక్కు చట్టమే లేకుండా చేసిన చరిత్ర బీజేపీది, దానికి మద్దతిచ్చిన టీఆర్ఎస్, వైసీపీది కూడా. రాష్ట్రానికి ఆయా సమస్యల పరిష్కారం కోసం నిధులను రాబట్టడంతోపాటు నిజామాబాద్ ప్రజల చిరకాల కోరికయిన పసువుబోర్డు ఏర్పాటుకు కేంద్రాన్ని నిలదీయడంలో టీఆర్ఎస్ విఫలమైంది. దేశంలో మతసామరస్యాన్ని చెరబడుతూ, యావత్ కాశ్మీర్‌ను ఓపెన్ ఎయిర్ జైల్ చేసిన బీజేపీకి వత్తాసు పలకడం ద్వారా టీఆర్ఎస్ ద్వంద్వ విధానాన్ని పాటిస్తున్నది. ఈ సంగతిని ప్రశ్నించడంలో తెలంగాణ రాష్ట్రాధినేత మిన్నకుండి పోతున్నారు. బీజేపీ వికృాఎత చేష్టలను, చర్యలను ప్రశ్నించడంలో, అడ్డుకోవడంలో టీఆర్ఎస్ పాత్ర అంతంత మాత్రమే... పైపైన తిట్టడం, కీలకాంశాల్లో చేతులు కలపడం, కారు కిందకు నీళ్లు రావడం ఖాయమని రాజ కీయ విశ్లేషకులే సెలవిస్తున్న సంగతి పరిశీలనలో ఉండాలి సుమా..!

రోడ్డు ప్రమాదాలను అరికట్టే పేరుతో మోడీ సర్కార్ ప్రజలను మరింత ఆగాధంలోకి నెట్టేయబోతున్నది. ఇటీవల ఆమోదించిన మోటారు వాహన చట్ట సవరణ(ఎమ్‌వీ యాక్టు) బిల్లు సెప్టెంబర్ నుంచి అమలులోకి రాబోతుంది. దీనివల్ల నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారులపై భారీగానే వడ్డన పడుతుంది. ఈ బిల్లు కోసం నాలుగేండ్లుగా కాషాయ ప్రభుత్వం పడుతున్న తాపత్రయం వెనుక రహస్యం ఏమిటన్న సందేహాలే ఇప్పుడు పటాపంచలయ్యాయి. భద్రత, సౌలభ్యం అంటూ రవాణా వ్యవస్థల్లో ప్రయివేటు శక్తులు, వ్యక్తులకు లబ్ది చేకూర్చేందుకు వాహన చట్ట సవరణ బిల్లును తెచ్చింది. బిల్లులో పేర్కొన్న సవరణలపై చాలా రాష్ట్రాలు అభ్యంతరం తెలిపాయి. ఇది తమ హక్కులను కాలరాయడమేనని స్పష్టం చేశాయి. కార్మిక సంఘాలు కూడా బిల్లును తీవ్రంగా వ్యతిరేకించాయి. కార్మికుల ఉపాధిని దెబ్బతీసే రీతిలో ఈ బిల్లును ఒప్పుకోబోమని తెగేసి చెప్పాయి. అయినా, వారి మాటను వినేందుకు మోడీ సర్కార్ సిద్ధం కాకపోవడం గమనార్హం. కార్మికులకు వ్యతిరేకంగా ఉన్న విధానాలను, కార్పొరేట్లు, ప్రయివేటు సంస్థలకు రూట్లను అప్పగించడం వంటి వాటిని బిల్లులో నుంచి తొలగించేందుకు ససేమిరా అంటోంది. కేంద్రమంత్రి గడ్కరీ చెప్పినట్టు ఈ బిల్లుతో 2020 నాటికి ప్రమాదాలను సగానికి సగం తగ్గించడం మాట అటుంచి రవాణారంగాన్ని ప్రయివేటు చేతుల్లో కట్టబెట్టడం ఖాయం. లోక్‌సభలో పూర్తి మెజారిటీ, వివిధ పార్టీలను చీల్చి రాజ్యసభలో పెంచుకున్న బలంతో చాలా బిల్లులను మోడీ ప్రభుత్వం ఆమోదింపజేసుకుంది. ఎమ్‌వీ చట్ట సవరణ బిల్లు కూడా అందులో భాగమే. మోడీ సర్కార్ అధికారంలోకి వచ్చినకొత్తలోనే మోటారు వాహన చట్టం-2016ను లోక్‌సభలో ప్రవేశపెట్టేందుకు సిద్ధమైంది. 2014లో రోడ్డు రవాణా, భద్రతా బిల్లు ఉండగా,, దానిపై వ్యతిరేకత రావడంతో పేరు మార్చి మోటారు వాహన చట్ట సవరణ బిల్లు-2016తో ముందుకొచ్చింది కేంద్రం. వాస్తవానికి 2014లోని బిల్లుకూ, 2016లోని బిల్లుకూ పెద్దగా తేడా లేదన్నది కార్మికసంఘాలు వాదిస్తూ వస్తున్నాయి. తర్వాత ఆయా రాష్ట్రాల సూచనలతో కొన్ని సెక్షన్లలో సవరణలు చేసినట్టు చెప్పినా బిల్లు కాపీని బహిర్గతం చేయలేదు. ఇటీవల ఉభయ సభల్లో ప్రవేశపెట్టిన సమయంలోనూ ముందస్తుగా బిల్లును సభ్యులకు అందించకపోవడం గమనార్హం. బిల్లులో ప్రధానంగా నిబంధనలను ఉల్లంఘించిన వాహనదారులపై భారీస్థాయిలో జరిమానాలు విధించడం.

# భర్త వేధింపులు భరించలేక పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించిన మహిళ




యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : తన భర్త వేధింపుల నుండి కాపాడాలని కోరుతూ యాదగిరిగుట్ట పోలీస్ స్టేషన్లో పోలీసులను తన తల్లిదండ్రులతో కలసి ఆశ్రయించింది. యాదగిరిగుట్ట మండలం బాహుపేట గ్రామానికి చెందిన భవిత అనే బాధిత మహిళ తెలిపిన వివరాల ప్రకారం తనకు 2016లో బచ్చన్నపేట మండలం పడమటి కేశాపురం గ్రామానికి చెందిన కోన్నే బాలరాజు అనే వ్యక్తితో వివాహం అయ్యిందని, తనకు ముగ్గురు ఆడపిల్లలు జన్మించడంతో తన భర్తతో పాటు తన అత్తింటి వాళ్ళ వేధింపులు ఎక్కువ అయ్యాయని ఆరోపించింది. తనకు అడ్డపిల్లలు పుట్టారని కారణంతో తనకు విడిపించుకోవడానికి లేనిపోని ఆరోపణలు చేసి ఇబ్బందులకు గురిచేస్తుండని తెలిపింది. తనకు తెలియకుండానే రెండు సంవత్సరాల క్రితం ఓ మహిళ అడ్వకేట్‌తో కలిసి కోర్ట్‌లో విడాకుల కేసు నమోదు చేసి తప్పుడు అడ్రస్‌కి నోటీసులు పంపి తనపై కోర్టులో తప్పుడు సమాచార ఇచ్చారని ఆవేదన వ్యక్తం చేసింది. చిత్రహింసలకు గురి చేసిన తన భర్త పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరింది. తన భర్త వేధింపుల పై యాదగిరిగుట్ట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తే మహిళ అడ్వకేట్‌తో కలసి యాదగిరిగుట్ట పోలీస్ స్టేషన్ వద్దకు వచ్చి తనతో పాటు తనకు సంబందించిన పెద్ద మనుషులపై తప్పుడు ఆరోపణలు చేస్తూ వీడియోలు తీసి సోషల్ మీడియా పోస్ట్ చేసి పరువుకు భంగం కలిగేలా చేసి మానసిక వేదనకు గురి చేసారని తెలిపింది. తప్పుడు ఆరోపణలు చేస్తూ వీడియోలు పోస్ట్ చేసిన సదరు మహిళ అడ్వకేట్ పై బార్ కౌన్సిల్‌తో పాటు హైకోర్టు లో ఫిర్యాదు చేస్తామని తెలిపింది.

# ద్విచక్ర వాహనాన్ని ట్రాక్టర్ ఢీకొట్టిన ప్రమాదంలో వ్యక్తి మృతి



గరిడేపల్లి, మేజర్‌న్యూస్ ః ద్విచక్ర వాహనాన్ని ట్రాక్టర్‌ను ఢీకొట్టిన ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన ఆదివారం మండల కేంద్రంలోని గుండాలమిట్ట ప్రాంతంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన బొంత సైదిరెడ్డి (75) మండల కేంద్రంలోని శివారులో ఓ ఫంక్షన్‌హాల్‌లో జరిగే కార్యక్రమానికి ద్విచక్రవాహన ంపై వెళ్తుండగా అప్పన్నపేట శివారులోని కంకరమిల్లు వద్ద కంకర్ లోడ్ చేసుకుని పరెడ్డిగూడెం వస్తున్న ట్రాక్టర్ డ్రైవర్ తన ట్రాక్టర్‌ను అతివేగంతో నడిపి గుండాలమ్మ గుడివద్ద యూటర్న్ తీసుకుంటుండగా ద్విచక్రవాహాన్ని ఢికొట్టడంతో సైదిరెడ్డికి తీవ్ర గాయాలై మృతి చెందినట్లు తెలిపారు.

# అక్రమ బెల్ట్ షాపుల్లో ఏరులై పారుతున్న మద్యం

(మొదటిపేజీ తరువాయి)

అక్రమ బెల్ట్‌షాపులను అరికట్టాల్సిన బాధ్యత ఎక్సైజ్ సిబ్బందిపై ఉండగా కంచె చేనుమెసినట్లు వారికి ఎక్సైజ్ సిబ్బంది అండదండలు మెండుగా ఉన్నాయని ఆరోపణలు వస్తున్నాయి.

***ఒళ్లుగుల్ల ఇల్లు గుల్లచేస్తున్న బెల్ట్‌షాపులు..***

గ్రామాలలో అక్రమంగా నిర్వహిస్తున్న బెల్ట్‌షాపులతో పేదవర్గాల ప్రజలు మద్యానికి బానిసై ఆర్థికంగా, అనారోగ్యంతో ఇబ్బందుల పాలవుతున్నారు. వైన్‌షాపుల వారు క్వార్టర్‌పై రూ.20 లు అదనంగా పెంచగా, బెల్ట్‌షాపుల వారు క్వార్టర్‌పై రూ.40లు పెంచి వినియోగదారులకు అమ్ముతున్నారు. దీంతో మందుబాబుల జేబలుకు చిల్లులు పడుతున్నాయి. బెల్ట్‌షాపులపై నిఘా పెట్టాల్సిన ఎక్సైజ్ అధికారులు మాముళ్ల మత్తులో జోగుతున్నారని గ్రామస్తులు విమర్శిస్తున్నారు. గ్రామాలలో బెల్ట్‌షాపులు నిర్వహించడానికి ఎటువంటి అనుమతులు లేవని చెప్తున్నా ఎక్సైజ్ సిబ్బంది వారిపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని పలువురు ప్రశ్నిస్తున్నారు.

***బెల్ట్‌షాపుల ముసుగులో నకిలీ మద్యం...***

బెల్ట్‌షాపులు నిర్వహిస్తున్న కొంత మంది నకిలీ మద్యాన్ని అమ్ముతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. అధిక రేట్లకు మద్యాన్ని అమ్ముతున్న ఎవరూ పట్టించుకోవడం లేదని ఈ ముసుగులో నకిలీ మద్యం అమ్మకాలు జోరుగా నడుస్తున్నాయని పలువురు విమర్శిస్తున్నారు. గ్రామాలలో అక్రమంగా నిర్వహిస్తున్న బెల్ట్‌షాపులను మూసివేయాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

***ఎక్సైజ్ సిఐ వివరణ...*** అక్రమంగా నడస్తున్న బెల్ట్‌షాపుల గురించి హుజూర్‌నగర్ ఎక్సైజ్ సిఐ నాగార్జునరెడ్డిని వివరణ కోరగా ఎక్కడ బెల్ట్‌షాపులు నడవటం లేదని ఎక్కడైనా బెల్ట్‌షాపులు ఉంటే సీజ్‌చేసి కేసులు పెడుతున్నామని తెలిపారు.

# సుమిత్ర భాయ్ ఆశయాలను సాధించాలి

## జాన్ వెస్లీ, తమ్మినేని వీరభద్రం, జూలకంటి రంగారెడ్డి, పోతినేని సుదర్శన్




మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : సుమిత్ర భాయ్ ఆశయాలను సాధించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, పోతినేని సుదర్శన్, ఎండి అబ్బాస్ డీజే నరసింహారావులు అన్నారు. ఆదివారం నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని బృందావన్ గార్డెన్‌లో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ సతీమణి సుమిత్ర భాయ్ సంతాప సభ నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుమిత్ర మృతి పార్టీకి తీరని లోటని అన్నారు. నివాళ్ళు అర్పించిన వారిలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నున్నా నాగేశ్వరరావు, ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, డబ్బికార్ మల్లేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాసం, కందాల ప్రమీల, వీరేపల్లి వెంకటేశ్వర్లు, వన్ టౌన్ టూ టౌన్ కార్యదర్శులు డా.మల్లు గౌతమ్ రెడ్డి, పాండు, జిల్లా కమిటీ సభ్యులు రవి నాయక్ వినోద్ నాయక్, శశిధర్ రెడ్డి, పరుశురాములు, అయూబ్ వరలక్ష్మి, రాగిరెడ్డి మంగారెడ్డి, సూర్యాపేట జిల్లా సిపిఎం నాయకులు పారేపల్లి మోహన్ రావు, వెంకట్ రెడ్డి, అనంత ప్రకాష్ అరుణ, గోవర్ధన, ఊర్మిళ, టిడిపి రాష్ట్ర నాయకులు బంటు వెంకటేశ్వర్లు, ఏం సీపీఐయు నాయకులు కాశి, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు దైద సత్యం పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే స్ఫూర్తితో నిరుపేద విద్యార్థికి ఆర్థిక సహాయం

## అందజేసిన మాజీ సర్పంచ్ వీరమల్ల శ్రీశైలం

మునుగోడు, మేజర్‌న్యూస్ : మునుగోడు నియోజకవర్గం ఘట్టుప్పల మండలం వెల్మకన్నె గ్రామానికి చెందిన భీమనపల్లి యాదయ్య కూతురు కావ్య నీట్ పరీక్షలో ప్రతిభ కనబరుస్తూ 393 వ ర్యాంకు సంపాదించింది. కానీ పేదరికము కారణముగా ఎంబీబీఎస్ కోర్సు చదువలేకపోతునాన్నని. నిస్సహాయ స్థితిలో ఉన్నది.స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న తెరట్‌పల్లి తాజా మాజీ సర్పంచ్, కాంగ్రెస్ నాయకులు వీరమళ్ళ శ్రీశైలం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని ఆదర్శముగా తీసుకొని కావ్యకు ఎంబిబిఎస్ చదవటానికి ఆదివారం తన వంతుగా లక్ష రూపాయలు ఆర్థిక సహాయంను అందజేశారు. ఈ సందర్భంగా ఆర్థిక సహాయంను అందజేసిన తాజా మాజీ సర్పంచ్ వీరమళ్ళ శ్రీశైలంకు కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గట్టుప్పల్ మండలం అధ్యక్షులు నామిని జగన్నాథం, రమణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ గట్టుప్పల్ మండలం అధ్యక్షులు భీమనపల్లి లింగస్వామి,మాజీ ఎంపిటిసి చాపల మారయ్య,రావుల పర్వతాలు, వెల్మకన్నె గ్రామ



శాఖ అధ్యక్షుడు షేక్ నూర్ నూర్ మహమ్మద, గ్రామ కాంగ్రెస్ నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఆలేరు పట్టణంలో పారిశుధ్యం పడకేసింది

## సిపిఐ నాయకుడు చెక్క వెంకటేష్




ఆలేరు, మేజర్‌న్యూస్ : ఆలేరు పట్టణంలో పారిశుధ్య పరిస్థితి దయనీయంగా మారిందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ తీవ్రంగా విమర్శించారు. ఆదివారం పట్టణంలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన ప్రధాన అతిథిగా హాజరై మాట్లాడుతూ మున్సిపల్ అధికారులు పారిశుద్ధ్య పనుల పట్ల పూర్తిగా నిర్లక్ష్యం చూపుతున్నారని ఆరోపించారు. పారిశుధ్యం సరిగా లేక ప్రజలు విషజ్వరాలతో బాధపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే పట్టణంలో పారిశుద్ధ్య పనులు ప్రారంభించి ప్రజల ఆరోగ్యం కాపాడాలని ఆయన డిమాండ్ చేశారు. అక్రమ నిర్మాణాలు అడ్డగోలుగా జరుగుతున్నా అధికారులు కళ్ళు మూసుకుని కూర్చున్నారని చెక్క వెంకటేష్ విమర్శించారు.ఈ కట్టడాలపై వెంటనే చర్యలు తీసుకోవాలని, లేకపోతే సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. మురికి కాలువల నుండి వెదజల్లే దుర్గంధం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో డ్రైనేజీ వ్యవస్థ లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, దీనికి శాశ్వత పరిష్కారం కల్పించాలన్నారు.పారిశుద్ధ్య కార్మికులకు సకాలంలో వేతనాలు, అలవెన్సులు చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బొడ్డు అంజనేయులు,ఎండి.అభి,గిరిరాజు అంజయ్య, ఎండి.జాంగిర్, కందుల మధు తదితరులు పాల్గొన్నారు.

# శ్రేష్టా విద్యతో విద్యార్థులకు బంగారు భవిష్యత్తు

మర్రిగూడ, మేజర్‌న్యూస్ : దేశవ్యాప్తంగా అత్యుత్తమ టాప్ టెన్ ప్రైవేటు రెసిడెన్షియల్ పాఠశాలలో అడ్మిషన్ కోసం నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్వహించే పోటీ పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన షెడ్యూల్డ్ క్యాస్ట్ విద్యార్థులకు సీట్లు అందించే లక్ష్యంగా శ్రేష్ట పథకాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తోంది. ప్రతి సంవత్సరం 3000 మంది విద్యార్థులకు 9వ తరగతి, 11వ తరగతిలో ప్రవేశం కోసం కేంద్ర ప్రభుత్వం ఈ ఎంట్రన్స్ టెస్ట్ నిర్వహిస్తున్నారు. (స్కీం ఫర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ ఫర్ స్టూడెంట్స్ ఇన్ హై స్కూల్స్ ఇన్ టార్గెట్ ఏరియాస్ ) మెరిట్ ఆధారంగా ఇండియాలో ఏ రాష్ట్రంలోనైనా ఎంపికైన విద్యార్థులకు సీబీఎస్ఈ సిలబస్ ఇంగ్లీషులో విద్యాబోధనతో పాటు వారికి అలాట్మెంట్ అయినా రాష్ట్ర భాషలో కూడా విద్యాబోధన ఉంటుంది. అత్యంత ప్రతిభావంతమైన విద్యార్థులకు శ్రేష్ట ఒక బెస్ట్ ఛాయిస్ అని చెప్పొచ్చు. శ్రేష్టలో ర్యాంకు సాధించిన విద్యార్థులకు ఫ్రీ ఎడ్యుకేషన్ తో పాటు రెసిడెన్షియల్, వంటి అన్ని సదుపాయాలు కార్పొరేట్ స్కూల్ స్థాయిలో కేంద్ర ప్రభుత్వమే భరిస్తుంది. ఎటువంటి ఫీజు లేకుండా ఆన్లైన్ పద్ధతిలో దరఖాస్తు చేసుకోవడానికి వీలు కల్పించింది. పరీక్ష విధానం ఆఫ్ లైన్ ఓఎంఆర్ పద్ధతిలో నిర్వహిస్తారు. 2025 - 26 సంవత్సరానికి సంబంధించి నోటిఫికేషన్ విడుదలైన నేపథ్యంలో ఈనెల 31 తారీకు వరకు ఆన్లైన్ దరఖాస్తు పూర్తి చేయాల్సి ఉంటుంది. డిసెంబర్లో జరిగే శ్రేష్ట ఎంట్రన్స్ టెస్ట్ కోసం పోటీ ఎక్కువైనా 7, 8 తరగతికి సంబంధించిన అన్ని సబ్జెక్టులో ప్రావీణ్యం కలిగి ఉంటే సరిపోతుందని మేధావి వర్గం సూచిస్తుంది. పూర్తి వివరాలకు www.nta.ac.in అధికారిక వెబ్సైట్ చూడవచ్చు.

### నవోదయ పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో

## డీఎస్పీగా ఎంపికైన శ్రీకాంత్‌కు ఘన సన్మానం



గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : గుర్రంపోడ్ మండలం జిన్నాయి చింత గ్రామానికి చెందిన ముడుసు శ్రీకాంత్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన గ్రూప్ వన్ ఫలితాల్లో డి.ఎస్.పిగా ఎంపికైన సందర్భంగా ఆదివారం శ్రీకాంత్ చదువుకున్న గుర్రంపోడ్ మండల కేంద్రంలోని నవోదయ ఉన్నత పాఠశాల యాజమాన్యం 2004-05 పదవ తరగతి విద్యార్థినీ విద్యార్థుల ఆధ్వర్యంలో మండల కేంద్రంలో నవోదయ ఉన్నత పాఠశాల ఆవరణలో శ్రీకాంత్‌ను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నవోదయ ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ వద్దిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ శ్రీకాంత్ చిన్నప్పటినుండి ఎంతో పట్టుదలతో శ్రమించి డీఎస్పీగా ఎంపిక కావడం తమ పాఠశాలకు ఎంతో గర్వ కారణమని అన్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ తాను సాధించిన ఈ గొప్ప విజయం వెనుక తన యొక్క ఉపాధ్యాయుల కృషి అమూల్యమైనదని తెలియజేశారు. తన విజయం తన అమ్మమ్మ కాశమ్మకు అంకితం చేస్తున్నానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నవోదయ ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ వద్దిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, ఉపాధ్యాయులు వద్దిరెడ్డి నరసింహారెడ్డి, రావుల వెంకటనారాయణ గౌడ్, పన్నాల గోపాల్, సత్యం, జహంగీర్, శ్రీనివాస్, స్వప్న, నేహా, చంద్రమోహన్, పూర్వ విద్యార్థులు నారాయణ, రొండి ఏడుకొండలు, రవి, శ్రీధర్, కొండలు, శివ, వెంకటేష్, శ్రీనివాస్, ప్రకాష్, చంద్రకళ, హసీనా, హేమలత పాల్గొన్నారు.

## మెరుగైన వైద్యం కోసం ఆర్థిక సహాయం అందజేసిన చల్లమల్ల కృష్ణరెడ్డి



సంస్థాన్‌నారాయణపురం, మేజర్‌న్యూస్ : నారాయణపురం మండలంలోని మల్లారెడ్డి గూడెం గ్రామానికి చెందిన వీరమల్ల సత్తయ్య భార్య వీరమల్ల పుష్పలత ఇటీవల అనారోగ్యానికి గురియై ప్రైవేటు హాస్పటల్లో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చల్లమల్ల కృష్ణరెడ్డి మెరుగైన వైద్య కోసం హాస్పటల్ ఖర్చులకు తన వంతుగా రూ 10,000 రూపాయలు, అదే గ్రామానికి చెందిన అన్నం మల్లేశ్ తన వంతుగా రూ.5000 రూపాయలను ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కోండ లింగస్వామి, కడ్తల సాయిలు, జినుకల కిరణ్, పందుల నరేష్. పందుల గణేష్, కొండూరు నవీన్, జినుకల మధు, తదితరులు పాల్గొన్నారు.

## డియస్పీగా ఎంపికైన రాహుల్‌కు సన్మానం

నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ : పట్టణానికి చెందిన రాహుల్ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన గ్రూప్ 1 ఫలితాలలో డియస్పీగా ఎంపిక కావడం పట్ల ఆదివారం సిఐ చర మందరాజు, ఎస్ఐ రవీందర్‌లు రాహుల్‌ను శాలువాతో సత్కరించడం జరిగింది.కార్యక్రమంలో రాహుల్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## పేదోళ్ల జోలికి వస్తే ఊరుకోం

### నిరుపేదలకు ఇండ్లు, ఇళ్ల సలాలు ఇవ్వాలి

### తాళ్లగడ్డలో పర్యటించిన జూలకంటి

### సమస్యలను దృష్టికి తెచ్చిన కాలనీ ప్రజలు



మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : పేదోళ్ల జోలికి వస్తే ఊరుకోబోమని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి హెచ్చరించారు. ఆదివారం నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని తాళ్లగడ్డ ఇందిరమ్మ కాలనీలలో ఆయన పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వీధి వీధినా తిరుగుతూ కాలనీ ప్రజలు పడుతున్న ఇబ్బందులను నేరుగా పరిశీలించారు. పలు సమస్యలను కాలనీ ప్రజలు జూలకంటి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 20 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన తాళ్లగడ్డ ఇందిరమ్మ కాలనీలో మౌలిక వసతులు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్లు డ్రైనేజీ వీధి దీపాలు లేక ప్రజలు అనేక కష్టాలు పడుతున్నారని రాత్రి వేళలో అందాకారంలో కాలం వెలదీస్తున్నారని తెలిపారు. మట్టి రోడ్లు గుంతల పడి ఉందని వర్షాలు వచ్చినప్పుడు బురదమయంగా మారి కనీసం నడిచే విధంగా లేదన్నారు. డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో మురికి నీరు అంతా రోడ్లపై వచ్చి చేరుతుందని దీనివల్ల ప్రజల్లో తీవ్ర అనారోగ్యాల బారిన పడుతున్నారని తెలిపారు. తాళ్లగడ్డలోని మల్లె తోట ప్రభుత్వ స్థలంను కొందరు ఆక్రమించుకొని నిరుపేదలకు అమ్మారని, అట్టి భూమి ప్రభుత్వ భూమి అని ఇప్పుడు ప్రభుత్వం అధికారులు పేదలను ఖాళీ చేయించాలని చూస్తున్నారని అది సరికాదన్నారు. పేదలకు ఇండ్లు ఇండస్థలాలు ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, అలా ఇవ్వని పక్షంలో నీడ కోసం పేదలు అష్ట కష్టాలు పడి కూడబెట్టుకున్న డబ్బులతో భూమిని కొనుగోలు చేసుకుని ఇల్లు నిర్మించుకుంటే ఇప్పుడు వాటిని స్వాధీనం చేసుకుంటామని అధికారులు చెబుతున్నారని తెలిపారు. అలా చేసి పేదలకు అన్యాయం చేస్తే ఊరుకోబోమని పేదల పక్షాన ఎర్రజెండా పోరాటాలు సాగిస్తుందని తెలిపారు. పేదలకు అండగా ఎర్రజెండా ఉండి వారికి పట్టాలు వచ్చేంతవరకు పోరాటాలు చేస్తుందని చెప్పారు. ఇల్లు నిర్మించుకున్న పేదలు భయపడాల్సిన అవసరం లేదని మీ వెంట ఎర్రజెండా ఉంటుందని భరోసా ఇచ్చారు. ప్రభుత్వం, అధికారులు పేదల జోలికి వెళ్లకుండా వారికి వెంటనే పట్టా సర్టిఫికెట్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం వన్ టౌన్ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్ రడ్డి జిల్లా కమిటీ సభ్యులు రాగిరెడ్డి మంగారెడ్డి, కెవిపిఎస్ జిల్లా నాయకులు కోడి రెక్క మల్లయ్య, ఐద్వా జిల్లా నాయకులు అరుణ, శాఖ కార్యదర్శి కరీం, సహాయ కార్యదర్శి జహంగీర్, రామారావు, వెంకటేశ్వర్లు, కోల వెంకటేశ్వర్లు, వీరేందర్, పున్నమ్మ, నాగమణి, సైదమ్మ, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు అండగా శివాజీ యూత్

చౌటుప్పల్, మేజర్‌న్యూస్: పట్టణ కేంద్రంలోని శివాజీ యూత్ ఆధ్వర్యంలో 20మంది నిరుపేద కుటుంమాలకు 25కిలోల బియ్యం బస్తాలు శ్రీశైలం పాల్గోని పంపిణీ ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా మాజీ పురపాలక ఉప చైర్మన్ బత్తుల శ్రీశైలం పాల్గోని పంపిణీ చేశారు. కార్యక్రమంలో శివాజీ యూత్ అధ్యక్షులు ఉడుగు వెంకటేశం గౌడ్, ప్రధాన కార్యదర్శి అనమోని గోవిందరారజు, మాజీ గ్రంథాలయ చైర్మన్ ఉడుగు మల్లేశం, న్యాయవాదులు తాడూరి పరమేష్, జక్కర్తి శేఖర్, రాజపేట అశోక్, అమృతం వెంకటేశం, కాసుల వెంకటేశం, గణేష్, భాస్కర్ చారి, రాజీరెడ్డి, సారథి తదితరులు పాల్గోన్నారు.



### లింకు రోడ్లకు కంకర పరిచారు...

## తారు రోడ్డు నిర్మాణం ఎప్పుడో....?

### - తారు వేయడంలో అధికారుల నిర్లక్ష్యమా...కాంట్రాక్టర్ల నిర్లక్ష్యమా..?

### - లింకు రోడ్డులకు తారు వేయకపోవడంతో తీవ్ర విమర్శలు..!



మునుగోడు, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని పలు గ్రామాలకు మంజూరు అయిన లింకు రోడ్ల అభివృద్ధి పనులు నత్తనడకన సాగుతున్నాయనీ విమర్శలు వస్తున్నాయి. లింకు రోడ్లకు కంకర పరిచే పనులు చాలా రోజుల క్రితం పూర్తి చేసినప్పటికీ, తారు రోడ్డు నిర్మాణం మాత్రం ఇంకా ప్రారంభం కాలేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామీణ రహదారుల వల్ల వర్షాకాలంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, రోడ్డు పనులు మధ్యలోనే ఆగిపోవడం వల్ల మట్టి, దుమ్ముతో ప్రయాణం కష్టంగా మారిందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కంకర వేయడం పూర్తయింది కానీ తారు రోడ్డు ఎప్పుడో వేస్తారో తెలియని పరిస్తితి నెలకొన్నదని మండిపడుతున్నారు. తారు రోడ్డు నిర్మాణం చేపట్టడంలో అధికారుల నిర్లక్ష్యమా లేక కాంట్రాక్టర్ల నిర్లక్ష్యమా అని అనుమానాలు వస్తున్నాయని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. అధికారులు, కాంట్రాక్టర్లు వచ్చి చూసి వెళ్ళిపోతున్నారు కానీ పనులు మాత్రం ముందుకు సాగడం లేదనీ గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఈ రోడ్లు పూర్తయితే పక్క గ్రామాలకు రాకపోకలు సులభమవుతాయని, రైతులు, వాహనదారులు వెళ్లడానికి సులభంగా ఉంటుందని వాపోతున్నారు. దీంతో పనులు ఆలస్యం అవడంతో గ్రామాల మధ్య రవాణా దెబ్బతింటుందని వాహనదారులు వెళ్ళడంలో తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నామని విమర్శిస్తున్నారు. ప్రభుత్వం ప్రజా అవసరాల పనులు సమయానికి పూర్తి చేయాలని, తారు రోడ్డు నిర్మాణం తక్షణమే ప్రారంభించాలనే డిమాండ్ చేస్తున్నారు. ఇకనైనా సంబంధిత శాఖ అధికారులు, కాంట్రాక్టర్‌లు తక్షణమే పనులను మొదలు పెట్టి తారు రోడ్డు నిర్మాణం పూర్తి చేయాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## నేడు నేషనల్ హైవేల దిగ్బంధం విజయవంతం చేయాలి

### బీసీ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి కృష్ణ



మునుగోడు, మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 9 ద్వారా పెంచిన బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే విధించడానికి నిరసనగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ పిలుపు మేరకు సోమవారం చేపట్టిన నేషనల్ హైవేల దిగ్బంధం విజయవంతం చేయాలనీ బీసీ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి కృష్ణ పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే ఇవ్వడం బీసీలకు చీకటి రోజని అన్నారు. ఇది బీసీల నోటి కాడి భూక్క ఎత్తగొట్ట డమేనన్నారు. రిజర్వేషన్ల అంశాన్ని కోర్టులో సవాల్ చేయడం వెనక రాజకీయ పార్టీల నేతల హస్తం ఉందని ఆరోపించారు. 57.6 శాతం జనాభా ఉన్న బీసీలు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తే జీర్ణించుకోలేకపోవడాన్ని తప్పుపడుతున్నారనీ విమర్శించారు. రిజర్వేషన్లు పెంపు తర్వాత స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు.

# బీసీ బిల్లు రిజర్వేషన్ పై నిరసన కార్యక్రమాలు



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలదేనని బిఆర్ఎస్వి మండల అధ్యక్షులు ఒగ్గ మల్లేష్ డిమాండ్ చేశారు. బీసీలకు రిజర్వేషన్ చట్టబద్ధత కల్పించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని బిఆర్ఎస్వి మండల అధ్యక్షులు ఒగ్గ మల్లేష్ అన్నారు. రిజర్వేషన్ విషయంలో కాంగ్రెస్, బిజెపిలు బీసీలను మోసం చేశాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మోసాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తామని అన్నారు. బిఆర్ఎస్ తోనే బీసీలకు సమాన హక్కులు అందుతాయిఅన్నారు. ఈ కార్యక్రమంలో దుద్దురు సిద్ధులు, కర్రె చంద్రశేఖర్, బీరు మల్లయ్య, ఇండ్ల ప్రసాద్, కర్రే కృష్ణ, గౌడ కరుణాకర్, కర్రె కర్ణాకర్, ఓరుగంటి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

**మిర్యాలగూడ టౌన్ :** బీసీలకు స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్‌లను



నిలుపుదల చేయడాన్ని నిరసిస్తూ బీసీ జేఏసీ ఆధ్వర్యంలో మిర్యాలగూడలో జ్యోతి రావు పూలే విగ్రహం వద్ద నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బీసీ జేఏసీ కన్వీనర్ మారం శ్రీనివాస్, బీసీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రాపోలు పరమేష్‌లు మాట్లాడుతూ బీసీలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు నిలుపదల చేయడం దుదృష్టకరం అన్నారు. రాజ్యాంగ పరంగా బీసీ బిసీలకు రిజర్వేషన్లు కల్పించే వరకు జేఏసీ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యాచరణ ప్రకటించి ఉద్యమిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు తిరుమలగిరి అశోక్, కోలా సైదులు ముదిరాజ్, మురళి యాదవ్, దాసరాజు జయరాజ్, నల్లగంతుల నాగభూషణం, గుడిపాటి కోటయ్య నాయుడు, భాస్కర్, నేతి సత్యనారాయణ, ముఖ్య రంజి బాబు, తోట వెంకటేశ్వర్లు, మల్లో సైదాచారి, ఈశ్వర చారి, క్రాంతి, శ్రీనివాస్, తన్నీరు పాండురంగయ్య, ఓగుల సైదులు గౌడ్, పసుల కాశయాదవ్, లక్ష్మీనారాయణ, రిబ్బ రాంబాబు, పానుగంటి హరికిషన్, ఉపేందర్, వెంకటేశ్వర్లు, పగిలి సైదయ్య, గంగుల బిక్షం, సోమలింగం తదితరులు పాల్గొన్నారు.



**మునుగోడు :** రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు రాజకీయ రిజర్వేషన్లు కల్పిస్తూ తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయం పై హైకోర్టు స్టే విధించడం దురదృష్టకరమని, బీసీ సమా జం భావోద్వేగాలను దెబ్బతీసిందని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఈర్ల లింగస్వామి ఆవేదన వ్యక్తం చేశారు. ఆది వారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీ బిల్లు రాష్ట్రంలో కోట్లా ది బీసీల ఆశల ప్రతీకగా నిలిచిందని అన్నారు. బీసీ సమాజం ఎన్నాళ్లుగానో ఎదురుచూస్తున్న రాజకీయ ప్రాతినిధ్యం కోసం ఈ బిల్లు ఒక ముఖ్యమైన అడుగుగా ఉందని పేర్కొన్నారు. ఈ సందర్భంలో హైకోర్టు స్టే రావడం తాత్కాలిక అడ్డంకి మాత్రమేనని, చివరికి న్యాయం బీసీల పక్షానే ఉంటుందని విశ్వాసం వ్యక్తం చేశారు.ప్రభుత్వం తక్షణమే న్యాయపరమైన చర్యలు తీసుకొని స్టే ఎత్తివేయించేందుకు కృషి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. బీసీల హక్కుల సాధన కోసం అన్ని వర్గాల బీసీ నాయకులు, సంఘాలు ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. బీసీలు రాష్ట్ర రాజకీయాల్లో సరైన ప్రాతినిధ్యం పొందే వరకు మా పోరాటం ఆగదన్నారు. బీసీ సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు అమలులోకి రావాలని, రాజకీయ న్యాయం జరగాలని ఆయన స్పష్టం చేశారు. బీసీ రిజర్వేషన్‌లు పెంచేంత వరకు బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో త్వరలో రాష్ట్రవ్యాప్తంగా అవగాహన సదస్సులు, నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఈ తెలిపారు.



**చింతపల్లి :** బిసి రిజర్వేషన్లపై హైకోర్టు ఇచ్చిన తీర్పుకు కాంగ్రెస్ పార్టీయే బాధ్యత వహించాలని చింతపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు సిమర్ల శ్రీను యాదవ్ అన్నారు. బిసిలకు రిజర్వేషన్లు 9ఇవ్వాలనే ఉద్దేశం కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదని ఆయన అన్నారు. కాంగ్రెస్ పై నమ్మకం కోల్పోయిందని, బిసిలను మోసం చేస్తోందని విమర్శించారు.

**చింతపల్లి :** ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ



మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనపై ప్రజలు అసంతృప్తిగా ఉన్నారని ఇచ్చిన 6 గ్యారంటీలు, 420 హామీలు నెరవేర్చలేదని, ఈ పథకాల ద్వారా ప్రజలకు బాకీ ఉన్న డబ్బులను కాంగ్రెస్ బాకీ కార్డు రూపంలో ప్రజలందరికీ చేరవేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన నయవంచక హామీలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు "కాంగ్రెస్ బాకీ కార్డు ఉద్యమం"ను జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా చేపడతామని అన్నారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అనేక అడ్డగోలు హామీలు ఇచ్చి ప్రజలను నమ్మించి ఓట్లు వేయించుకొని గద్దె నెక్కింది అని అన్నారు. మేము అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే హామీలన్ని అమలు చేస్తాం అని, అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతి వేదికలో కాంగ్రెస్ పార్టీ చెప్పింది అని ఆయన అన్నారు. ప్రజలను నమ్మించడానికి మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గ్యారంటీ కార్డులను పంచి ప్రజలను మభ్యపెట్టి అధికారం లోకి వచ్చింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 22 నెలలు కావస్తుంది కానీ ఏ ఒక్క హామీ కుడా సక్రమంగా అమలు చేయలేదు. పథకాల అమలు తక్కువ ప్రచారం ఎక్కువ అన్న తీరున కాంగ్రెస్ పార్టీ పాలన సాగుతుంది. అనాడు ఎన్నికల్లో అనేక హామీలు ఇచ్చి వాటిని అమలు చేస్తాం అంటూ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఏ విధంగా గ్యారంటీ కార్డులు ఇచ్చి మోసం చేసిందో ప్రజలకు వివరిస్తాము. ప్రతి మహిళకు 2500 ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది కానీ ఇప్పటి వరకు అమలు కాలేదు. 22 నెలలుగా 2500 చొప్పున 55000 కాంగ్రెస్ ప్రతి మహిళకు బాకీ పడింది అని ఆయన అన్నారు. వృద్దులకు, పెన్షన్ వాళ్లకు అధికారం లోకి రాగానే 4000 పెన్షన్ చేస్తాం అన్నారు కానీ కేసీఆర్ ఇచ్చిన 2000 మాత్రమే ఇస్తున్నారు. 22 నెలలుగా వృద్ధులకు బీడీ పెన్షన్ దారులకు కాంగ్రెస్ 44,000 బాకీ పడింది అని ఆయన తెలిపారు. దివ్యంగులకు పెంచుతామన్న 6000 పెన్షన్ అమలు చేయక ప్రతి దివ్యంగునికి 22 నెలల్లో 44,000 కాంగ్రెస్ బాకీ పడ్డది, రైతు భరోసా 15,000 చొప్పున రైతులకు, కౌలు రైతులకు 14 నుండి 19 వేలు, రుణ మాఫీ 2,00,000 బాకీ ఉంది, బోనస్ ప్రతి ఎకరాకు 12500 చొప్పున నాలుగు పంటలకు 50,000 రైతుకు కాంగ్రెస్ బాకీ పడింది అని, విద్యాభరోసా కార్డు 5,00,000 ఇస్తామన్నారు ఇవ్వలేదు. ఉపాధి హామీ కూలీలకు, ఆటో డ్రైవర్లకు సంవత్సరంకు 12,000 చొప్పున రెండు ఏండ్లకు 24,000 కాంగ్రెస్ బాకీ ఉంది అని, విద్యార్థులకు 2 లక్షల ఉద్యోగాలు, 22 నెలలుగా ఇవ్వని నిరుద్యోగ భృతి 88,000 కాంగ్రెస్ పార్టీ బాకీ పడ్డది అని ఆయన తెలిపారు. ఇప్పటి వరకు పెళ్లిళు అయినా ఆడబిడ్డలకు తులం బంగారం, విద్యార్థులకు స్కూటిలు, ఫీ రియంబర్స్‌మెంట్ 8000 కోట్లు కాంగ్రెస్ పార్టీ బాకీ పడింది. బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఈ రెండు ఏండ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం వివిధ పథకాలు ద్వారా ప్రజలకు ఎంత బాకీ పడిందో తెలిసేలా కాంగ్రెస్ బాకీ కార్డులను ప్రజలకు పంచుతాం అని అన్నారు. పార్టీ కార్యకర్తలు కాంగ్రెస్ బాకీ కార్డులను ప్రజల్లోకి విస్తృతంగా ఒక ఉద్యమంగా తీసుకెళ్లాలి. ప్రజలకు కాంగ్రెస్ చేస్తున్న మోసాన్ని, వివరిస్తూ అవగాహనా కల్పించాలి కార్యకర్తలకు దిశానిర్దేశం చేసారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి, కేతావత్ బీల్యానాయక్, మండల అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్ రెడ్డి, పార్టీ నాయకులు ఉజ్జిని విద్యాసాగర్ రావు, కొండూరు. శ్రీనివాస్, బాదేపల్లి పులిరాజ్ గౌడ్, కే.వెంకటయ్య, తమ్మడగోని శంకర్, పొగాకు శ్రీశైలం, మల్లోజు జగన్, కే.యాదయ్య, బి.నిరంజన్ గౌడ్, అక్రం, పరమేష్, నరేష్, రామకృష్ణ, అంకం శీను, జిట్ట. జగన్, ఈదయ్య, దుర్గయ్య, కృష్ణ, కార్యకర్తలు పాల్గొన్నారు.

**మిర్యాలగూడ టౌన్ :** 42 శాతం బీసీ రిజర్వేషన్ పై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం అన్నారు. ఆదివారం నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని బృందావన్ గార్డెన్‌లో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ సతీమణి సుమిత్ర భాయ్ సంతాప సభలో ఆయన పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం బిసి రిజర్వేషన్ అమలు చేసేందుకు ప్రయత్నం చేసిందని కానీ కేంద్రం అది అమలు కాకుండా అడ్డుకుంటుందని ఆరోపించారు. బీసీ రిజర్వేషన్ చట్టబద్ధత కోసం రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టును అప్పీల్ చేయబోతుందని, అది సరిపోదని అన్ని పార్టీలను కలుపుకొని కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. అలా చేస్తేనే 42 శాతం బీసీ రిజర్వేషన్ అమలవుతుందన్నారు. ట్రంపు భారతదేశ పై అనేక సుంకాలు విధిస్తున్నాడని,



దీనిపై ప్రధాని మోడీ మెతక వైఖరి వహించడం సరికాదన్నారు. అమెరికా వ్యవసాయ ఉత్పత్తులైన సోయాబిన్, పత్తి, మాంసం, పాలు వంటి వ్యవసాయ ఉత్పత్తులను భారతదేశానికి దిగుమతి చేసేందుకు ట్రంపు ప్రయత్నిస్తున్నాడని అలా చేస్తే దేశంలో వ్యవసాయం కుంటుపడుతుందని చెప్పారు. అమెరికా వ్యవసాయ ఉత్పత్తులు కారణంగా భారతదేశానికి నష్టం కలుగుతుందని చెప్పారు ట్రంపు విధించే సుంచాలకు వ్యతిరేకంగా పోరాటాలు, ఉద్యమాలు, చేపట్టనున్నట్టు తెలిపారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని వాటి పరిష్కారం కోసం ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం దాన్యం కోతలు సాగుతున్నాయని అవసరమైన ఐ కెవి కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు న్యాయం చేయాలని కోరారు. రైతులకు మద్దతు అందించి ఆదుకోవాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు, ఇళ్ల సలాలు ఇవ్వాలని కోరారు. రిటైర్డ్ అయిన ఉద్యోగులకు పెండింగ్లో ఉన్న బెనిఫిట్స్ వెంటనే మంజూరు చేయాలన్నారు. గ్రామాల్లో సమస్యలు తీష్ట వేశాయని ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని వెంటనే వాటి పరిష్కారం కోసం ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, రాష్ట్ర కమిటీ సభ్యులు నున్నా నాగేశ్వరరావు, ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, డబ్బికార్ మల్లేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాసం, కందాల ప్రమీల, వీరేపల్లి వెంకటేశ్వర్లు, వన్ టౌన్ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, రవి నాయక్ వినోద్ నాయక్ శశిధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**అడ్డగూడూర్ :** యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండల కేంద్రంలో



కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమైందని కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఎంత బాకీ పడిందో వివరిస్తూ ఇంటింటికి తిరుగుతూ బాకీ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఆరు గ్యారంటీలతో పాటు 420 హామీలు ఇచ్చి భరోసా కార్డుతో మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిందన్నారు. అధికారంలోకి వచ్చి 22 నెలలు అయినా ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమైందన్నారు. మహిళలకు 2500 రూపాయలు, దివ్యాంగులకు పెన్షన్ 6000 రూపాయలు, వృద్ధులకు 4000 రూపాయల పెన్షన్, విద్యార్థులకు స్కూటీ, ఆడబిడ్డ పెళ్లిళ్లకు తులం బంగారం, రైతు భరోసా 15000 రూపాయలు, నిరుద్యోగులకు భృతి, విద్యార్థులకు విద్యా భరోసా 5,00,000 రూపాయలు, ఆటో కార్మికులకు 24000 రూపాయలు, రైతు కూలీలకు 12000 రూపాయలు బాకీ ఉందన్నారు. రాబోయే స్థానిక ఎన్నికలలో ఓటు కోసం మీ ఇంటికి వచ్చే కాంగ్రెస్ నాయకులను ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చిన తర్వాతే ఓటు అడగాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి దర్శనాల అంజయ్య, మాజీ మార్కెట్ చైర్మెన్ చిప్పలపల్లి మహేంద్రనాథ్, చౌగోని సత్యంగౌడ్, మాదాని ఆంథోని, గజ్జెల్లి రవి, గూడెపు పరమేష్, దాసరి బాలరాజు, మందుల కిరణ్, గూడెపు నరేష్, బాలెంల అయోధ్య, చిప్పలపల్లి మహేందర్, సూరారం రాజు, పోలేపాక అబ్బులు, బాలెంల రాజు, గుగ్గిళ్ల భరత్, నవీన్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సిఎం సహాయనిధి చెక్కు పంపిణీ

అడవిదేవులపల్లి, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని బంగారికుంట గ్రామపంచాయతీకి చెందిన కుర్ర బాల ఇటీవల అనారోగ్యంతో బాధపడుతుండటంతో మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నలమోదు భాస్కర్‌రావు, మాజీ ఎమ్మెల్సీ ఎం.సీ కోటిరెడ్డి సహకారంతో మంజూరైన రూ.21500 గల సిఎం సహాయనిధి చెక్కును ఆదివారం బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కుర్ర శ్రీను, బిఆర్ఎస్ నాయకులు కరంటోతు రవి, మంగ్తా, మంగా, లక్ష్మా,లక్ష్మణ్,శ్రీను, చిన్ననాయక్ పాల్గొన్నారు.

# మా న్యూ బ్రాన్ నెస్ట్ ఆసుపత్రిలో పసికందుల ప్రాణం...పదిలం

## - చిన్నారులకు అధునాతన కార్పోరేట్ వైద్యం - డా.నితీష్, స్నేహరెడ్డి








నల్లగొండ ప్రతినిధి, మేజర్‌న్యూస్ : నల్లగొండ పట్టణంలో చిన్నారులకు అధునాతన కార్పొరేట్ స్థాయి వైద్యంతో పాటు మెరుగైన సదుపాయాలు కల్పించడమే మా నెస్ట్ న్యూ బ్రాన్ చిల్డ్రన్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లక్ష్యమని డా.నితీష్, డా.స్నేహరెడ్డిలు అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రం లోని డాక్టర్స్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన నెస్ట్ న్యూ బ్రాన్ చిల్డ్రన్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌ను ఆదివారం అనురాగ్ చిల్డ్రన్ హాస్పిటల్ డా.సుధాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యాధునిక సదుపాయాలతో నిర్మించిన ఈ హాస్పిటల్లో నైపుణ్యం కలిగిన వైద్య సిబ్బందితో చిన్నారులకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. హైదరాబాద్ స్థాయి చిన్నపిల్లల హాస్పిటల్‌ను నల్లగొండలో ప్రారంభించ డం ఎంతో శుభ పరిణామం అన్నారు. చిన్నారులకు ప్రత్యేక వైద్య సేవలు రక్త సేకరణ, స్కానింగ్, ఆక్సిజన్ వెంటిలేటర్స్, బరువు పెంచడం వంటి అత్యాధునిక పరికరాలతో వైద్యం అందించి చిన్నారులకు ప్రాణ రక్షణ కల్పించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని నల్లగొండ జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఐఎంఏ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డా.పుల్లారావు మాట్లాడు తూ విదేశాల్లో వైద్యం అందించి హైదరాబాదులో ఉండకుండా నల్ల గొండలో స్థిరపడి ఇక్కడే హాస్పిటల్ నిర్మించి పిల్లలకు వైద్య సేవలు అందించడం గర్వకారణం అన్నారు. వీరు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి మెరుగైన వైద్యం అందించడం జరుగుతుందని చెప్పారు. ప్రీ మెచ్యూర్ నూతన టెక్నాలజీతో నిర్మించిన ఈ హాస్పిటల్‌లో అత్యవసర, సేవలు అందించనున్నారని పేర్కొన్నారు. ప్రస్తుతం మెరుగైన వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని ఆయన అన్నారు. 24 గంటల వైద్యుల పర్యవేక్షణలో సిబ్బంది సేవలు అంది స్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ మాజీ నీలగిరి అధ్యక్షులు డాక్టర్ అనిత రాణి,డాక్టర్లు రమేష్, సుబ్బారావు, నితీష్, విశ్వ జ్యోతి, రాఘవేంద్ర రెడ్డి, కీర్తి, రవికుమార్, వీరారెడ్డి, ఐఎంఏ నీలగిరి డాక్టర్లు, పేరా మెడికల్ సిబ్బంది,శశి ల్యాబ్ టెక్నీషియన్లు తదితరులు పాల్గొన్నారు.

# విదేశాల్లో స్వామివారి కల్యాణోత్సవ వివరాలు ఎందుకు వెల్లడించడం లేదు ?

## దేవస్థానం అధికారులను ప్రశ్నించిన బిజెపి యాదగిరిగుట్ట పట్టణ అధ్యక్షుడు కర్రె ప్రవీణ్

యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట పట్టణ బిజెపి కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. దీని ఉద్దేశిస్తూ పట్టణ అధ్యక్షులు కర్రె ప్రవీణ్ మాట్లాడుతూ యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానంలో జరుగుతున్న అక్రమాలను వెలుగులోకి తెచ్చే ప్రయత్నంలో ఈరోజు ఆలయ ఈవో ఖండించడాని భారతీయ జనతా పార్టీ తరఫున ఖండించడం జరుగుతుంది. ఎందుకనగా స్వామివారి ప్రచారానికి, హిందు ధర్మ పరిరక్షణ అనే కుంటిసాకులు చెప్పడం సిగ్గుచేటు. అంతలా స్వామి వారి మహిమలు, ప్రచారం చెయ్యాలని ఉంటే మన దేశంలో ఉన్న అన్ని రాష్ట్రాలలో స్వామివారి కళ్యాణము జరిపి హిందూ ధర్మ ప్రచారం చెయ్యడం. కాని జేబులు నింపుకోవడం కొసం దేవుడి పేరు చెప్పి ఆలయ అధికారులు బృందాలు ఎన్నో సార్లు విదేశాల పర్యట చేస్తూ నాలుగు రోజుల కళ్యాణం కోసం నలభై ఐదు రోజుల పర్యటన ఎంజాయ్ చేయడానికి కాకపోతే హిందూ ధర్మ పరిరక్షణకు ఏవిదంగా ఉన్నాయేం అనే అలోచన ఆలయ ఉన్నతాధికారులు గమనించాలి. మొదట ఈ అవినీతి అధికారుల మీద ఆదాయానికి మించిన ఆస్తుల కేసు పెట్టి విచారణ చేయాలి. వీళ్లు ఉద్యోగం పొందినపుడు వీళ్ళ ఆస్తులు ఎంత ఇప్పుడు ఎంత. ఎందుకు ప్రభుత్వం వీరి మీద చర్యలు తీసుకుంటలేరు విదేశాలలో స్వామి కళ్యాణం పేరుచెప్పి దేవుడి విగ్రహాలు కారులో సీటు బెల్టులు వేసి తిప్పడం, ఇతర వ్యక్తులు ముట్టుకోవడం ధర్మ విరుద్ధంగా ఆలయ ఈవోకు కనబడటం లేదా? మన భారత దేశంలో తెలంగాణ రాష్ట్రంలో ఎన్నిసార్లు స్వామి వారి కళ్యాణం చేసారని మేము ప్రశ్నిస్తు న్నాం..? అంతేకాకుండా ఇతర రాష్ట్రాలలో ఎన్నిసార్లు కళ్యాణ మహోత్స వాలు జరిపారో ఆలయ ఈవో తెలపాలని డిమాండ్ చేస్తున్నాం..? వేరే ప్రైవేట్ వ్యక్తులు కూడా ఖర్చులు భరిస్తాం మా దగ్గరికి దేవుడి ఉత్సవ విగ్రహాలతో కళ్యాణం చేయండి అంటారు వెళ్తారా మరి ? యాదగిరిగుట్ట దేవస్థానం నుండి కళ్యాణం పేరుతో విదేశాలకు వెళ్తూ డబ్బులు దండుకుం టున్న అధికారుల, అర్చకుల వారిపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేస్తున్నాం. ఈ రకంగా దేవస్థానం పరువు అప్రతిష్ట పాలు అవుతుందని స్థానిక ప్రజలే నిందిస్తున్న గాని అధికారులకు మాత్రం బుద్ధి రావడం లేదు. ఇక్కడ పాలన గాలికి వదిలేసి నెలలు నెలలు పోతున్నాయి. దేవస్థా నంలో ఎన్నో అక్రమాలు చేస్తూ ఆగమ శాస్త్ర విరుద్ధంగా వ్యవహరిస్తున్న వారిపై భారతీయ జనతా పార్టీ కొరడా ఝుళిపిస్తదని హెచ్చరిస్తున్నాం. ఇట్టి కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి జిల్లా భానుచందర్, కార్యదర్శి పాలుగుల సురేష్, ఆవుల సత్యనారాయణ, సీనియర్ నాయకులు బెలిదే అశోక్, బందరపు మల్లేష్ గౌడ్, సుడుగు రాజిరెడ్డి, దొమ్మాట నరేష్, బోడ బుచ్చిబాబు, లక్ష్మయ్య, శివరాత్రి శ్రీశైలం, రాపోలు నవీన్, భోగ అజయ్, కాలూరి విజయ్, శివరాత్రి వంశీ, వంగ శ్రీకాంత్, ప్రవీణ్ పాల్గొన్నారు.




# తుర్కపల్లి కుమ్మర సంఘం అధ్యక్షునిగా రాములు ఏకగ్రీవ ఎన్నిక



తుర్కపల్లి, మేజర్‌న్యూస్ : తుర్కపల్లి మండల కేంద్రంలో ఆదివారం కుమ్మర సంఘం గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. తుర్కపల్లి గ్రామ కమిటీ అధ్యక్షునిగా జివిలికపల్లి రాములు, ఉపాధ్యక్షులుగా బాలరాజు, గంగాధరి నరసింహులు, ప్రధాన కార్యదర్శిగా భాస్కర్, సహాయ కార్యదర్శిగా గోపాల్, ప్రచార కార్యదర్శిగా రాజు, కోశాధికారిగా జివిలికపల్లి మహేష్, గ్రామ యూత్ అధ్యక్షునిగా గంగదారి పవన్, గౌరవ అధ్యక్షులుగా శ్రీనివాస్, బాలనర్సయ్య, గంగదారి నర్సింలు, గౌరవ సలహాదారులుగా సత్తయ్య, బాల నరసయ్య, రాములు, నర్సింలు, కార్యవర్గ సభ్యులుగా నాగరాజు, శ్రవణ్, వినయ్, చంద్రకాంత్, శివ, మణికంఠ, రాములను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కుమ్మర సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు దేవరుప్పల మల్లేష్, నియోజకవర్గ కన్వీనర్ జివిలికపల్లి అంజనేయులు, మండల ప్రధాన కార్యదర్శి నాగాయపల్లి శివరాములు, కోశాధికారి జాగిల్లపురం సత్యనారాయణ, ప్రచార కార్యదర్శి కొలనుపాక కొండల్, మీడియా కోఆర్డినేటర్ మహేష్, యూత్ అధ్యక్షుడు తిగుళ్ల బాలకృష్ణ, మండల యూత్ ప్రధాన కార్యదర్శి రాజు తదితరులు పాల్గొన్నారు.

## కంఠ మహేశ్వరుడి స్ఫూర్తితో

# కల్లుగీత కార్మికుల హక్కుల కోసం పోరాడుతాం



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : ఆదిమ కాలంలో కల్లుగీత వృత్తికి అండగా నిలిచిన కంఠమహేశ్వరుడి స్ఫూర్తితో నేడు గీత కార్మికుల హక్కుల కోసం పోరాడుతామని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల వెంకటరమణ అన్నారు. ఆదివారం యాదగిరిగుట్టలో జరిగిన సమావేశంలో వారితోపాటు రాష్ట్ర ఉపాధ్యక్షులు బొలగాని జయరాములు, వి.వెంకటనరసయ్య ఉన్నారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాద నివారణ కోసం ఇస్తున్న కాటమయ్య రక్షణ కవచం పథకం నత్తనడక నడుస్తుందని వృత్తి చేసే వారందరికీ ఇవ్వాలని, పెండింగ్ ఎక్స్‌గ్రేషియా డబ్బులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వృత్తిలో ఉపాధి కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యచరణ చేపట్టాలన్నారు. గత మూడు సంవత్సరాల క్రితం యాదగిరిగుట్టలో జరిగిన రాష్ట్ర మహాసభల సందర్భంగా వేలాదిమంది గీత కార్మికులు హక్కుల కోసం ఐక్యమత్యంగా కదలి వచ్చారని సూర్యాపేటలో జరిగే నాలుగవ మహాసభకు కూడా అదే స్ఫూర్తితో తరలిరావాలని గీత కార్మికులకు పిలుపునిచ్చారు. ఈనెల 28వ తేదీన చౌటుప్పల్లో జరిగే జిల్లా మహాసభ జయప్రదం చేయాలని అన్నారు. ఈ సందర్భంగా గుండ్లపల్లి యాదగిరి పల్లి గ్రామ సొసైటీల అధ్యక్షులు సభ్యుల ఆధ్వర్యంలో వారిని ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు జిల్లా రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఆశీర్వదించారు. ఇట్టి కార్యక్రమంలో యాదగిరిగుట్ట మున్సిపల్ మాజీ చైర్మన్ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు శ్రీ శ్రీమతి ఎరుకల సుధా హేమెంధర్ గౌడ్, గుట్ట మండల గౌరవ అధ్యక్షులు ఎరుకల హేమేందర్, గుట్ట మండల అధ్యక్షులు కోల వెంకటేష్ గౌడ్, గుండ్లపల్లి సొసైటీ అధ్యక్షులు గంధమల్ల ఉపేందర్ గౌడ్, యాదగిరి పల్లి సొసైటీ అధ్యక్షులు సీస కృష్ణ గౌడ్,తుర్కపల్లి మండల అధ్యక్షులు మారగోని శ్రీరామమూర్తి, గౌడ సంఘాల ముఖ్య సలహాదారు ఆరే లక్ష్మయ్య గౌడ్, గుండ్లపల్లి లింగం గౌడ్, కొమ్మ గాని రాము గౌడ్, మచ్చ నరసింహ గౌడ్, గుండ్లపల్లి శ్రీరామ్ గౌడ్, రాగిరు జగదీష్ గౌడ్, గౌడ నాయకులు, గౌడ కులస్తులు పాల్గొనడం జరిగింది.